క్లుప్తంగా

లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎంపీ

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): నాగర్‌కర్నూల ఎంపీ డా.మల్లురవి మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డిని మంగళవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ నెల 19న నిర్వహించే కర్మ కార్యక్రమానికి హాజరు కావాలని డా.మల్లురవిని కోరారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

అమ్రాబాద్: రైతులు, బ్యాంకు వినియోగదారులు దళారులను ఆశ్రయించొద్దని అమ్రాబాద్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రాజ్‌కుమార్ మంగళవారం విలేకరులతో తెలిపారు. రుణమాఫీ, పంటరుణం తదితర సమస్యలపై దళారులను ఆశ్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఏ ఇబ్బందులు ఉన్న నేరుగా బ్యాంక్ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్య సమస్యలు దూరం

బల్మూర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తమ పిల్లలు ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటారని గ్రామ కార్యదర్శి రమాదేవి సూచించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వీరంరాజ్‌పల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భారతి, ఉపాధ్యాయురాలు స్నేహలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెరియార్‌కు నివాళి

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం సాంఘిక విప్లవోద్యమ పితామహుడు పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ద్రావిడ ఉద్యమ మహానేత, జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు పెరియార్ రామస్వామి నాయకర్ పుట్టి 145 సంవత్సరాలు గడిచిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉస్మానియా జేఏసీ నాయకులు గుడిపల్లి రవి, బహుజన మేధావుల సంఘం నాయకులు పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కల్యాణ్, మధు, నాగేష్, మొగులాల్, మల్లేష్, శ్రీను, బాలనాగయ్య, చంద్రశేఖర్,చందు, సాయిబాబ పాల్గొన్నారు.

19 నుంచి ఆటల పోటీలు

తెలకపల్లి: ఈ నెల 19వ తేదీ నుంచి మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలకపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ డి శ్రీను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 68వ ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంసీహెచ్‌ఎస్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు పాల్గొంటాయని పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో విద్యార్థులు దాదాపు 600 మంది పాల్గొంటారని తెలిపారు.

మహిళలు, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

తాడూరు: మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి బెదిరింపులకు పాల్పడవద్దని జిల్లా షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన షీ టీం అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. టీ సేఫ్ యాప్‌పై అవగాహన కలిపించారు. సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితో ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని జాగ్రత్తగా ఉండాలి తప్ప అధైర్యపడొద్దన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలో, మండల, జిల్లా కేంద్రాలలో షీ టీం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు వెంకట్‌నాయక్, కేజీబీవీఎస్ఓ విజయ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

తాడూరు: మండలంలోని శిర్సవాడ లక్ష్మీనర్సింహ ఆలయంలో మంగళవారం అనంత పద్మనాభస్వామి సామూహిక నోములు, వ్రతాలు నిర్వహించారు. అనంత పద్మనాభుడి గురించి భక్తులకు అవగాహన కలిపించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలకు విద్యార్థుల ఎంపిక



వెల్దండ: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు చెందిన 25మంది విద్యార్థులు ఎస్‌జీఎఫ్ క్రీడలకు ఎంపిక కావడంతో మంగళవారం ప్రిన్సిపల్ స్వర్ణరత్నం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మోడల్ స్కూల్ విద్యార్థులకు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడకారుల ఎంపిక నిర్వహించారన్నారు. వివిధ ఆటల్లో ప్రతిభ చాటి ఎస్‌జీఎఫ్ క్రీడలకు 25మంది విద్యార్థులు ఎంపికై నట్లు తెలిపారు. అండర్-14 విభాగానికి 11మంది, అండర్-17 విభాగానికి 14మంది విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ జట్లకు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.



అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



కల్వకుర్తిలో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే , కాంగ్రెస్ నాయకులు



ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రజాపాలనలో పాల్గొన్న అధికారులు

ఊరూరా ప్రజాపాలన దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలు
- పలు చోట్ల జాతీయ జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ భవనంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– నాగర్‌కర్నూల్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ, వైస్ ఎంపీపీ నిర్మల జాతీయ పతాకం ఆవిష్కరించారు.

– తెలకపల్లిలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలు, గ్రామ పంచాయితీల వద్ద పంచాయతీ కార్యదర్శులు జెండాలు ఎగరవేశారు.

– ఉప్పునుంతల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సునిత, ఎంపీడీఓ కార్యాయలం వద్ద ఎంపీడీఓ మోహన్‌లాల్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం సైదులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల వ్యవసాయాధికారి రమేష్, డాక్టర్ బిక్కులాల్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

– పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ సతీష్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నాగేంద్రం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జెకె మోహన్ త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు.

– కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఇబ్రహీం జాతీయ జెండాను ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ జనార్దన్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

– లింగాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ పాండునాయక్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐ జగన్‌మోహన్, ఉన్నత పాఠశాల దగ్గర హెచ్‌ఎం బషీర్ అహ్మద్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– వెల్దండ మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ కురుమూర్తి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

– బిజినేపల్లి మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– తాడూరు మండల కేంద్రం, గ్రామాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎస్‌ఐ మహేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ మహమ్మద్ అలీ, ఎంపీడీఓ బ్రహ్మచారి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– ఉప్పునుంతల మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలపై జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

– దోమలపెంటలోని ఈగలపెంట పోలీస్ స్టేషన్‌లో శివాజీ జాతీయ జెండా ఆవిష్కరించారు.

– మన్ననూర్‌లో జూలూరు సత్యనారాయణ, సంబు వెంకటరమణలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాన్ని గ్రామ కార్యదర్శికి అందజేశారు.

– కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

– చారకొండ మండలంలోని తహసీత్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, సీఏసీఎస్ కార్యాయంలో చైర్మన్ గుర్వయ్య గౌడ్ జెండా ఆవిష్కరించారు.

– అమ్రాబాద్, పదర మండలాల ప్రభుత్వ కార్యాలయాల్లో, మండలాల్లోని గ్రామ పంచాయతీలలో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

– బల్మూర్ మండలంలో ఐసీడీఎస్ వద్ద సీడీపీఓ దమయంతి, పీహెచ్‌సీ వద్ద డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ గురుస్వామి, తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ పరశునాయక్, మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ రాఘవులు, కేజీబీవీలో ఎస్‌ఓ లలిత, డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పరంగి రవి, పీఏసీఎస్ వద్ద చైర్మన్ నర్సయ్య యాదవ్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు.



ఉప్పునుంతలలో..



తెలకపల్లి తహసీల్దార్ కార్యాలయంపై..



పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద అభివాదం చేస్తున్న తహసీల్దార్ జెకె మోహన్

రూ.80 కోట్లతో మోడల్ పాఠశాల



జటప్రోల్‌లో పాఠశాలలకు స్థలం పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బదావత్ సంతోష్

- జటప్రోల్, గోప్లాపూర్‌లో స్థల పరిశీలన
- మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బడావత్ సంతోష్

పెంట్లవెల్లి: ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణం రూ.80 కోట్లతో నిర్మిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి మండలంలోని జటప్రోల్, గోప్లాపూర్ గ్రామాల్లో స్థల పరిశీలన చేశారు. జటప్రోల్ గ్రామంలో 508 సర్వేనంబర్‌లో, గోప్లాపూర్‌లో 177, 147 సర్వే నెంబర్లలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జటప్రోల్ ఎంతో పురాతనమైందని, సురభిరాజ వంశస్తులు పరిపాలించిన గ్రామమన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతం, చూడటానికి ఎంతో చక్కగా అహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఈ స్థలాన్ని ఎంచుకోవడం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి అహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. ఈ స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ మాడల్ స్కూల్‌ను రూ.80 కోట్లతో నిర్మిస్తామన్నారు. వెంటనే జటప్రోల్‌లో పాఠశాల నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

అర్హులందరికి రూ.2 లక్షల రుణమాఫీ..

రైతులందరికి కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని, ఈ నెల చివరిలోపు రుణమాఫీని పూర్తి చేస్తామని మంత్రి జూపల్లి తెలిపారు. రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. మండలాల వారీగా రుణమాఫీ కాని రైతుల లిస్ట్‌ను పరిశీలించి కలెక్టర్‌కు, వ్యవసాయ అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. వెంటనే గ్రామాల్లో తిరిగి రుణమాఫీ కాని ప్రతి రైతు వివరాలు సేకరించి రుణమాఫీ అయ్యే విధంగా కృషి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి త్వరలోనే ప్రతిపక్షాల నోరుల మూయిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ నాగరాజు, ఎంఆర్ఓ వైజయంతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవింద్‌గౌడ్, భీంరెడ్డి, నాగిరెడ్డి, నరేష్, కురుమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ రూరల్: విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేషరెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభ్యున్నతికి తమవంతు సహకారం అందిస్తామని, ఆలయ అభివృద్ధికి తోడ్పడతామన్నారు.

- సమాజంలోని ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు.
- మన్ననూర్ స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు.
- పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని వీర బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.
- అచ్చంపేట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- చారకొండలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సంఘం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.
- తెలకపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ చిత్రపటాన్ని ఊరేగించారు. మహిళల మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.
- తాడూరు మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఆలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.
- ఉప్పునుంతల మండల కేంద్రంలో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతిని భక్తిశద్ధలతో ఘనంగా నిర్వహించారు.
- లింగాల మండలంలో వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు.
- పెంట్లవెల్లి మండల కేంద్రంలో స్వామివారిని పల్లకీ సేవ నిర్వహించారు.

ముగిసిన గణేశ్ నిమజ్జనం

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో మంగళవారం నిర్వహించిన వినాయక నిమజ్జనంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతి, రాజశేఖర్, చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్: కొల్లాపూర్‌లో గణేశ్ ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. పట్టణంలో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. విగ్రహాల వద్ద లడ్డు వేలం పాట నిర్వహించి, అన్నదానం ఏర్పాటు చేశారు. ఊరేగింపులో యువకులు నృత్యాలు చేస్తూ కోలాటాలు వేశారు. సోమశిలలోని కృష్ణానదితో పాటు, అంకిరావుపల్లి సమీపంలోని కేఎల్ఐ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని వినాయక శోభాయాత్ర అనంతరం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం మంగళవారం తెల్లవారుజామున వరకు కొనసాగింది. పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు కమాన్ వద్ద బయటకు రావడానికి వీలు లేకపోవటంతో వేరేమార్గం ద్వారా నిమజ్జనానికి తరలింది. ఎన్నార్ పాఠశాల ముందు ఒక కమిటీ వాళ్లు ఏర్పాటు చేసిన రేకులషెడ్డు తొలగించకపోవటంతో ఇబ్బందులు వస్తున్నాయని నిరసన చేపట్టంతో కొద్దిపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది.



కొల్లాపూర్‌లో భక్తులకు అన్నదానం

తెలకపల్లి: 11వ రోజు గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. భక్త బృందాలు, యువజన సంఘాల నాయకులు గ్రామాల్లో ఊరేగించి అనంతరం నిమజ్జనం చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను అవమాన పరిచారని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. సచివాలయం ఎదుట పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని వేరే చోటుకు మారుస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అచ్చంపేట రూరల్: తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ అచ్చంపేటలో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోంది

నాగర్‌కర్నూల్ రూరల్: కేంద్రంలోని బీజేపీ అవలంభిస్తున్న మతోన్మాద వర్గీకరణను దేశ ప్రజలందరూ ఎండగట్టాల్సిన అవసరం ఉందని సీపీఎం సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వీరతెలంగాణ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఎం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

కల్వకుర్తిరూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలీన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, మల్లయ్యలు మాట్లాడారు.

బల్మూర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తోందని, దీన్ని తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపు నిచ్చారు. మండల కేంద్రం బల్మూర్‌లో మంగళవారం నిర్వహించిన సీపీఎం మండల మహాసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

కొల్లాపూర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా కొల్లాపూర్‌లో సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

తాడూరు: సీపీఎం ఆధ్వర్యంలో చర్లటిక్యాలలో సీపీఎం జెండాను ఆవిష్కరించి అమరులకు పూలమాలలు వేశారు.

తెలకపల్లి: సెప్టెంబర్ 17 వారసులు కమ్యూనిస్టులే అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అచ్చంపేట రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని సీపీఎం ఆధ్వర్యంలో అచ్చంపేటలో బైక్ ర్యాలీని నిర్వహించారు.



బల్మూర్‌లో సీపీఎం మండల మహాసభ ర్యాలీలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పర్వతాలు

మన్ననూర్: నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో అమరులైన కామ్రేడ్స్ త్యాగాలను మరువలేమని సీపీఎం జిల్లా నాయకుడు మల్లేష్ అన్నారు. మన్ననూర్‌లో కామ్రేడ్ రాములు స్థూపం వద్ద తెలంగాణ విలీన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థూపం ఆవరణలో సీపీఎం జెండాను ఆవిస్కరించి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు పెర్ముల గోపాల్, మాడ్గుల నర్సింహ్మ, రాములు, సయ్యద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



మన్ననూర్‌లోని కాలపాని జైలు మాట్లాడుతున్న నాయకులు

మన్ననూర్: ఆర్‌ఎస్‌ఎస్, ఆర్య సమాజ్, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మన్ననూర్‌లో గతంలో ఉన్న కాలపాణి జైలు, ప్రస్తుత అర్యసమాజ్ భవనం ముందు ఆర్యసమాజ్ జిల్లా కార్యదర్శి పులిజాల శేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దక్షిణ పద స్టడీ సంస్థకు చెందిన శైలజ, కల్యాణ చక్రవర్తి మాట్లాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంబు శ్రీనివాసులు, ప్రభావతమ్మ, జయమ్మ, చంద్రమౌళి, బాలకృష్ణ, రాజారాం, నర్సింహ్మ, కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను పట్టణాధ్యక్షుడు నర్సింహ ఎగురవేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోది జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.

అమ్రాబాద్: నైజాం పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. స్థానిక వివేకానంద విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు నిరంజన్, శివ, రాజేష్, పాలేష, శ్రీకాంత్, బాలరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

స్వచ్ఛతపై అవగాహన



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో ప్రజలందరికి స్వచ్ఛతపై అవగాహన అవసరమని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, బీసీ గురుకుల బాలికల పాఠశాల స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన కోసం స్వచ్ఛత హి సేవ- 2024 పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్ హిమబిందు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శివ, మున్సిపల్ సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉన్నారు.

ఉప్పునుంతల: మనకు ప్రాణవాయువును అందించే చెట్లను పెంచుకుంటేనే భవిష్యత్‌లో మానవ జాతికి మనుగడ ఉంటుందని ఎంపీడీఓ మోహన్‌లాల్ అన్నారు. మండల కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు.

లింగాల: మండల పరిషత్ కార్యాలయం సముదాయాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నివాళి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు ఉసేనయ్యను శాలువాలతో సన్మానించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ మాట్లాడారు.

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడంతో రైతాంగ సాయుధ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఈర్ల చంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కృష్ణాజీ, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, కరుణాకర్, మధు, ఆంజనేయులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో అమరులైన నాయకులకు నివాళి

క్షయవ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

బల్మూర్: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ప్రశాంతి సూచించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం గోదల్ గ్రామంలో క్షయవ్యాధి నిర్మూలన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమ, వెంకటమ్మ, ఎల్‌టీ రెడ్యా, ఏఎన్‌ఎంలు రత్నాబాయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ఆదుకుంటాం

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తాను సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెం గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గంగనమోని తిరుపతయ్య, నసీర్, వీరేందర్, చందర్, రామన్‌గౌడు, కత్తె ఈశ్వర్, చంద్రగౌడు, శంకర్, అవంతి తదితరులు పాల్గొన్నారు.

కాల్వలు తెగినా పట్టించుకోవడం లేదు

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కాల్వలు తెగి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని వైఆర్‌ఆర్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 15 రోజులుగా కాల్వల్లో నీరు ఆగిపోయినా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. సమావేశంలో జనార్దన్‌రెడ్డి, సూర్యప్రకావ్ రావు, గణేష్, రాము నాయక్, లింగం, భగత్‌సింగ్, శ్రీధర్ ఉన్నారు.

కుల గణన చేపట్టాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: దేశంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీసీల లెక్కలు తేల్చాలని దేశమంతా కోరుకుంటుంటే ఇవేమీ పట్టనట్లు బీజేపీ ప్రభుత్వం మొండికేస్తోందని, తక్షణమే బీసీ లెక్కలు తేల్చాలని లేందంటే కేంద్రంలో బీజేపీ తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నరేంద్రమోదీ బీసీ కులగణనపై దృష్టి సారించాలన్నారు.